విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న
జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత
కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
31-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 151

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

భారీగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు

సాయంత్రం క్యూలో ఉన్న వారికి అనుమతి

గజ్వేల్‌లో భారీ ర్యాలీ నిర్వహించిన ఎంపి రఘునందన్

2లో

## జలశక్తి కమిటీ ముందు ముగిసిన భేటీ

పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును తొలగించాలి

కమిటీ ముందు తెలంగాణ డిమాండ్

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** కేంద్ర జలవివాదాల పరిష్కార కమిటీ సమావేశం ముగిసింది.

# కెసిఆర్‌కు సిట్ షాక్



## మరోమారు నోటీసులు జారీ

ఫామ్‌హౌజ్ విచారణ కుదరదని స్పష్టీకరణ

నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి

ఆదివారం 3గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని నోటీస్

న్యాయనిపుణులతో చర్చించి నోటీసులు ఇచ్చిన సిట్

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

**ప్రభాత సూర్య (క్రైమ్ మిర్రర్):** కాగా, నిన్న( గురువారం) సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు.

- మిగతా 2వ పేజీలో



## హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ

వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు.

2లో

## మరో వివాదంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

వీణవంక సమక్క జాతరలో పోలీసులతో గొడవ

పోలీస్ కమిషనర్ ను మతం పేరుతో దూషించినట్లు ఆరోపణలు

కౌశిక్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు

**ప్రభాత సూర్య , ఇన్వెస్టిగేషన్ బ్యూరో**

నిత్యం వివాదాలతో సావాసం చేసే హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. మరో వివాదంలో చిక్కుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌ను మతం పేరుతో దూషించారనే ఆరోపణలతో ఆయనపై కేసు నమోదైంది. గురువారం తన సొంత నియోజకవర్గంలోని వీణవంకలో జరిగిన సమ్మక్క జాతర సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుంది.



2లో



# ఢిల్లీని తాకిన నైనీ

## తెలంగాణ పరిణామాలపై ఏఐసీసీ సీరియస్

## పీసీసీ చీఫ్ ను వివరణ కోరిన కేసీ వేణుగోపాల్

తెలంగాణలో కొద్దిరోజులుగా ప్రకంపనలు సృష్టిస్తున్న నైనీ బ్లాక్ టెండర్ల సెగ ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని తాకింది. రాష్ట్ర కాంగ్రెస్ లో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఏఐసీసీ దృష్టికి వెళ్లాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రెండు గ్రూపులుగా మారినట్లు ఎత్తులు, పైఎత్తులు వేసుకుంటున్నట్లు వారికి సమాచారం అందింది. దీంతో పరిస్థితి చేయిదాటక ముందే చక్కదిద్దాలనే హైకమాండ్ యోచిస్తోంది. ఈ మేరకు ఫిబ్రవరి మొదటి వారంలో ఢిల్లీకి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కను ఆదేశించింది.

ఫిబ్రవరి మొదటివారంలో

సీఎం రేవంత్,
డిప్యూటీ సీఎం భట్టిని

ఢిల్లీకి రావాలని ఆదేశం

పరిస్థితి చేయిదాటక

ముందే చక్కదిద్దాలని నిర్ణయం

భట్టితో ముగ్గురు మంత్రుల
భేటీతో కొత్త వివాదం

తెలంగాణలో ఏం జరుగుతోంది?

**ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో**

దేశంలోని అనేక రాష్ట్రాల్లో వరుసగా అధికారం కోల్పోతూ వస్తున్న కాంగ్రెస్ పార్టీకి.. అధికారంలో ఉన్న తెలంగాణలో చోటుచేసుకుంటున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వాన్ని ముందుండి నడిపించాల్సిన నేతలే గ్రూపులుగా మారి.. కాంట్రాక్టుల కోసం కొట్లాడుకుంటుండడంపై అధిష్ఠానం సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఓవైపు సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్నా.. రాష్ట్రంలో నైనీ బ్లాక్ టెండర్ల వివాదం రగులుతూనే ఉంది. సీఎం గైర్హాజరీలో ప్రభుత్వాన్ని నడిపించాల్సిన డిప్యూటీ సీఎం.. వరుస ప్రెస్ మీట్లు పెడుతూ

- మిగతా 2వ పేజీలో



## వెదురు కర్రలే దైవాలుగా... గద్దెలే గర్భగుడులుగా

కోట్లాది హృదయాలను ఏకం చేస్తున్న జాతర

మేడారం మహా జాతరకు ప్రముఖుల రాక

గవర్నర్, డిజిపి, మంత్రుల దర్శనాలు

## తెలంగాణ ప్రయోజనాలను వదులుకోం

- పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు పై చర్చే లేదు
- హరీష్ రావు నిజాలు తెలుసుకుని మాట్లాడాలి
- పదేళ్లలో సాగునీటి రంగాన్ని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్
- మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** కేంద్ర జలసంఘం ఛైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు అంశాన్ని అధికారులు పూర్తిగా వ్యతిరేకించినట్టు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షించేలా అవసరమైన వాదనలను అధికారులు వినిపించారని చెప్పారు. పోలవరం - బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని శుక్రవారం నాటి సమావేశంలో సీడబ్ల్యూసీ ఛైర్మన్ స్పష్టంగా చెప్పారన్న మంత్రి...

## తెలంగాణ ప్రాజెక్టులకు పాతర

- చంద్రబాబుతో దోస్తీతో ఎపికి లైన్ క్లియర్
- నల్లమల సాగర్ ప్రాజెక్ట్ కోసం నాటకాలుడుతన్న రేవంత్
- ఇరిగేషన్ మీటింగ్ బాయ్‌కాట్ చేయడం ఒక్కటే మేలు
- రేవంత్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్న హరీష్ రావు

## భవిష్యత్ భారత్‌పై అవగాహన పెంచుకోవాలి

- ప్రపంచంలో వస్తున్న మార్పులను స్టడీ చేయాలి
- విద్యార్థులతో భేటీలో సిఎం చంద్రబాబు
- టీచర్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

**చిత్తూరు,ప్రభాత సూర్య :** భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి.

# తెలంగాణ ప్రాజెక్టులకు పాతర

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** ఏపీ సీఎం చంద్రబాబుతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ కట్టి తెలంగాణకు అన్యాయం చేస్తున్నడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. చంద్రబాబుతో దోస్తీ కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డిని తెలంగాణ సమాజం క్షమించదని అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి హరీష్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కేంద్రానికి 10 డీపీఆర్‌లు పంపి ఏడు ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఒక్క అనుమతి కూడా తేలేదని ఎద్దేవా చేశారు. 'ఢిల్లీ మీటింగ్‌కు వెళ్లేందుకు ఆదిత్యనాథ్ మినహా తెలంగాణ సోయి కలిగిన ఒక్క ఇంజినీర్ దొరకలేదా..?' అని హరీష్‌రావు ప్రశ్నించారు. మన తెలంగాణ నీళ్లను ఏపీకి తీసుకువెళ్లే కుట్ర ఇది. తెలంగాణ సోయి ఉన్న ఒక్క ఇంజినీర్ దొరకలేదా..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు చేస్తున్నారు. పోనుపోను అంటూనే మీటింగ్‌లకు అటెండ్ కావడం ఏమిటి..? తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమే మీ చర్చల లక్ష్యమా..?' అని ప్రశ్నించారు. సమైక్య పాలనలో మనకు నీటి వాటాల్లో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ.. నేడు మరో చారిత్రక ద్రోహం చేస్తున్నదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. ఇవాల్టి ఇరిగేషన్ మీటింగ్ ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణకు మరణశాసనం రాయబోతున్నదని చెప్పారు. పోలవరం నల్లమలసాగర్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తున్నది. ఆ కుట్రల తీరును ఒకసారి గమనించండి. పోను పోను అనుకుంటూన్నే ÷శివంత్ రెడ్డి నాడు ఢిల్లీ మీటింగ్‌కు వెళ్ళాడు. ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపాడు. పెట్టబోను అంటూనే సంతకంపెట్టి తెలంగాణ నదీ జలాల హక్కులను కాలరాశాడు.

## హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.

## జలశక్తి కమిటీ ముందు ముగిసిన భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర జలవివాదాల పరిష్కార కమిటీ సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటలపాటు ఈ భేటీ జరిగింది. అజెండాలో 12 అంశాలు చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టవద్దని కోరింది. ట్రైబ్యునల్ తీర్పు వచ్చే వరకు 50 శాతం వాడుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ అధికారులు లేవనెత్తిన పలు అంశాలపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. వారంలోగా అజెండా అంశాలు ఖరారు చేసి లిఖితపూర్వకంగా ఇవ్వాలని సీడబ్ల్యూసీ ఛైర్మన్ తెలిపారు. అజెండా అంశాలు ఖరారయ్యాక భేటీ తేదీని ఖరారు చేస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నదీ జలాల నిర్వహణ, వినియోగం విషయంలో కొనసాగుతున్న వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం శుక్రవారం ఢిల్లీలో ప్రారంభమైంది. సీడబ్ల్యూసీ ఛైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతోంది. కమిటీ తదుపరి చర్చల కోసం జల వివాదాలకు సంబంధించిన అజెండా అందజేయాలని కమిటీ సభ్యులను సీడబ్ల్యూసీ ఛైర్మన్ కోరారు. ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖ సలహాదారులు, ఇంజనీర్ ఇన్‌- చీఫ్‌లు, జలవనరుల శాఖ అధికారులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ ఛైర్మన్లు, ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజనీర్ హాజరయ్యారు. ఏపీ నుంచి జలవనరుల శాఖ అడ్వైజర్- వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పలువురు అధికారులు హాజరయ్యారు. అలాగే తెలంగాణ నుంచి ఆదిత్యనాథ్, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, కేంద్ర రాష్ట్ర సమన్వయ అధికారి గౌరవ్ ఉప్పల్ హాజరయ్యారు.

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్‌ల ఉపసంహారణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు రాష్ట్ర ఎన్నికల సంఘం 'టీఈ పోల్' మొబైల్ యాప్ ఏర్పాటు చేసింది. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్టు ఎస్ఈసీ తెలిపింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ గడువు మగియగా.. అప్పటి వరకు క్యూలైన్‌లో ఉన్న వారిని నామినేషన్ వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఉంది.

### వెదురు కర్రలే దైవాలుగా... గద్దెలే గర్భగుడులుగా

**మేడారం,ప్రభాత సూర్య :** వెదురు కర్రలే దైవాలుగా, గద్దెలే గర్భగుడులుగా, పసుపు,కుంకుమలే వజ్రాభరణాలుగా, బెల్లమే నిలువెత్తు బంగారంగా, ఒడిబియ్యమే పరమాన్నంగా, చీర ముక్కరైక బట్టలే సారెలుగా మారి తల్లులకు సమర్పించే అపూర్వ ఆధ్యాత్మిక మహోత్సవం మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర భక్తి పారవశ్యంతో అట్టహాసంగా కొనసాగుతోంది. వన దేవత మన దేవత జన దేవత అంటూ అపార విశ్వాసంతో కోట్లాది భక్తుల హృదయాలను ఏకం చేసే ఈ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన జాతరకు దేశం నలుమూలలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తజనం మేడారానికి తరలివస్తున్నారు. జాతర ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడుతోంది. ఎటు చూసినా భక్తులే దర్శనమిస్తున్నారు. క్రమబద్ధంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లలో భక్తుల బారులు దర్శనానికి ఎదురుచూస్తుండగా, ప్రశాంత వాతావరణంలో తల్లుల దర్శనాలు సజావుగా కొనసాగుతున్నాయి. భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాయి.

# ఢిల్లీని తాకిన నైనీ

(మొదటి పేజీ తరువాయి)

వివాదానికి మరింత ఆజ్యం పోస్తున్నారంటూ హైకమాండ్ కు రాష్ట్రానికి చెందిన కొందరు నేతలు మెయిల్స్ ద్వారా సమాచారం అందించారు. దీంతో ఈ వ్యవహారంపై పార్టీ పెద్దలు పూర్తి స్థాయి సమాచారాన్ని తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. ఆ సమాచారం ఆధారంగానే సోమవారం ఢిల్లీలో జరిగిన వివిధ రాష్ట్రాల పీసీసీ అధ్యక్షుల సమావేశం అనంతరం.. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను కేసీ వేణుగోపాల్ ప్రశ్నించినట్టు చెబుతున్నారు. వేణుగోపాల్ తో ప్రత్యేకంగా సమావేశమైన మహేశ్ గౌడ్.. ఈ అంశంపై ముక్తసరిగానే సమాధానాలు ఇవ్వడంతో ఆయనపై కూడా మండిపడినట్లు సమాచారం. ఇక ఉపేక్షించి లాభం లేదని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వెంటనే ఢిల్లీకి రావాలని ఆదేశించినట్లు తెలిసింది. అయితే సీఎం రేవంత్ విదేశీ పర్యటనలో ఉండడంతో ఆయన తిరిగి రాగానే.. తమను కలవాల్సిందిగా కేసీ వేణుగోపాల్ హుకుం జారీ చేశారని సమాచారం.

**భట్టితో మంత్రుల సమావేశం..**

నైనీ బ్లాక్ టెండర్ల వివాదం తీవ్రంగా రగులుతున్న వేళ.. మరింత జాగ్రత్తగా నడుచుకోవాల్సిన కాంగ్రెస్ నేతలు.. అందుకు భిన్నంగా వివాదాన్ని మరింత పెద్దది చేసేలా వ్యవహరించారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ముగిశాక గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన ఎట్? హోం విందు తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమావేశమ య్యారు.



సుమారు రెండున్నర గంటలకుపైగా ఈ నలుగురి సమావేశం కొనసాగింది. సుదీర్ఘంగా పొద్దుపోయే వరకు జరిగిన వీరి భేటీ మధ్యలో కాంగ్రెస్ సీనియర్? నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కూడా జాయిన్? కావడం చర్చనీయాంశమైంది. వీరి భేటీ సందర్భంగా ప్రధానంగా సింగరేణి బొగ్గు స్కామ్? పైనే జరిగినట్లు తెలిసింది. అయితే ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో రాష్ట్రంలోని నలుగురు కీలక మంత్రులు ఒకచోట కూడటం సంచలనంగా మారింది. పాలనా పరమైన నిర్ణయాల కోసం ప్రభుత్వ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన సబ్ కమిటీలో వీరంతా సభ్యులు కూడా కాదు. అయినా వీరు ప్రత్యేకంగా, అదీ భట్టివిక్రమార్క నివాసంలో సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీఎం రేవంత్?రెడ్డి వ్యవహారశైలిపై వారంతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో భట్టివిక్రమార్కకు తలెత్తిన విభేదాలను పరిష్కరించాల్సిందిపోయి.. ముఖ్యమంత్రే మరింత పెద్దది చేశారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. తాము దశాబ్దాల పాటు కష్టపడి సంపాదించుకున్న పేరు ప్రతిష్ఠలు మంటగలిసేలా సీఎం లీకులు ఇస్తున్నారని, ఇంత కుట్రపూరిత వాతావరణాన్ని ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.

**పీసీసీ చీఫ్ కూ తెలియకుండానే..**

మంత్రుల ప్రత్యేక సమావేశం గురించి ప్రభుత్వంలోనే ఇతర మంత్రులకు ఎవరికీ సమాచారం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అంతేకాదు.. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు కూడా వీరి భేటీపై సమాచారం లేకపోవడం మరింత వివాదాస్పదంగా మారింది. ఇంతకీ మంత్రుల కార్యాచరణ ఏమిటన్న చర్చ కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా.. రాజకీయ వర్గాల్లోనూ మొదలైంది. అయితే వీరి సమావేశం గురించి కనీస సమాచారం లేని మహేశ్ గౌడ్ కు ఢిల్లీలో విలేకరుల నుంచి ఈ ప్రశ్న ఎదురుకావడంతో ఏమని సమాధానం చెప్పాలో తెలియని ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. అయితే మంత్రులు సమావేశం కావడంలో తప్పేమీ లేదని, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించి ఉంటారని ఆయన దాటవేసే ధోరణి ప్రదర్శించినా.. పార్టీలో మాత్రం ఆంధోళనకర వాతావరణమే నెలకొంది. ఇది ఎక్కడిదాకా వెళు తుందోనన్న చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి.. అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి పట్టా అందుకుని వచ్చేసరికి ఇక్కడ ప్రభుత్వం పట్టాలు తప్పేలా ఉందన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

# మరో వివాదంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జాతరకు వెళ్లేందుకు కౌశిక్ రెడ్డి తన కుటుంబంతో కలిసి భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. అయితే, జాతర నిర్వహణపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం పరిమిత వాహనాలనే అనుమతిస్తామనంటూ పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.. కారు దిగి జాతీయ రహదారిపైనే బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సమయంలో కౌశిక్ రెడ్డి పోలీసులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్‌ను ఉద్దేశించి మతం పేరుతో అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. "వచ్చేది మా ప్రభుత్వమే, అప్పుడు మీ సంగతి చెబుతాను" అంటూ పోలీసులను కౌశిక్ రెడ్డి బెదిరించారు. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఒకానొక దశలో ఎమ్మెల్యేకు, పోలీసులకు మధ్య తోపులాట కూడా జరిగింది. చివరకు పోలీసులు కేవలం నాలుగు వాహనాలకు అనుమతి ఇవ్వడంతో ఆయన జాతర వద్దకు చేరుకున్నారు.

**కొబ్బరికాయ విషయంలోనూ గొడవ..**

జాతరలో దళిత మహిళా సర్పంచ్‌తోనే కొబ్బరికాయ కొట్టించాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పట్టుబట్టారు. అయితే గద్దెపైకి సమ్మక్క రాకముందే ఎమ్మెల్యే అక్కడికి వెళ్లడాన్ని తప్పుబడుతూ పోలీసులు ఆయనను పంపించే ప్రయత్నం చేశారు. అందుకు ఆయన ససేమిరా అనడంతో మరోసారి గొడవ మొదలైంది. పరిస్థితి చేయి దాటుతుందని గ్రహించిన పోలీసులు కౌశిక్ రెడ్డిని బలవంతంగా అక్కడి నుంచి పంపించివేశారు. జాతర నిర్వహిస్తున్న ట్రస్టీ వర్గానికి, కౌశిక్ రెడ్డి వర్గానికి మధ్య ఉన్న విభేదాల వల్లే గొడవలు జరుగుతాయని భావించి పోలీసులు ముందుగానే ఆయనను నియంత్రించే ప్రయత్నం చేశారు. కానీ, ఆయన దానిని ప్రతిఘటిస్తూ.. పోలీసులపై ఎదురుదాడికి దిగారు. దీంతో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం, దౌర్జన్యం చేయడం, అధికారులను దూషించడం వంటి అభియోగాలపై ఎమ్మెల్యేపై బీఎన్ఎస్ (దీమీా) సెక్షన్లు 126 (2), 132, 196, 299 కింద కేసులు నమోదయ్యాయి.

## పొరపాటైంది.. క్షమించండి..

పోలీసులపై తాను చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో క్షమాపణ తెలిపారు. కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలంను ఉద్దేశిస్తూ వ్యాఖ్యలు చేసినందుకు తనపై కేసు నమోదు కావడం, పోలీసు అధికారుల సంఘాలు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించడంతో కౌశిక్‌రెడ్డి దిగివచ్చారు. అవి.. తాను ఉద్దేశపూర్వకంగా చేసిన వ్యాఖ్యలు కాదని, పోలీసులంటే తనకు గౌరవం ఉందని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. సమ్మక్క జాతరకు వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకొని తీవ్ర ఒత్తిడికి గురి చేశారని, ఒత్తిడిలో మాట జారానని తెలిపారు. తన మాటలతో ఎవరికైనా మనోభావాలు దెబ్బతింటే క్షమించాలని కోరారు. పనిలో పనిగా.. సీఎం రేవంతరెడ్డి ప్రోత్బలంతోనే తనపై రాజకీయంగా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంతకుముందు.. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలను ఐపీఎస్ అధికారుల సంఘం, తెలంగాణ పోలీసు అధికారుల సంఘం తీవ్రంగా ఖండించాయి. ఐపీఎస్ అధికారి మతాన్ని ఉద్దేశిస్తూ కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు చేసినందున ఆయన వెంటనే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఐపీఎస్ అధికారుల సంఘం కార్యదర్శి విక్రమ్‌సింగ్ మాన, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి డిమాండ్ చేశారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం కూడా కౌశిక్‌రెడ్డి తీరుపై మండిపడినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. తాను ఒక ప్రజాప్రతినిధిని అని కూడా చూడకుండా.. తన పట్ల, తన కుటుంబ సభ్యుల పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. సంబంధిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్పీకర్‌ను కలిసి లేఖ సమర్పించారు. తాను సమ్మక్క-సారలమ్మ దేవాలయాన్ని దర్శించుకునేందుకు వెళ్తుండగా.. ఎలాంటి ముందస్తు ఉత్తర్వులు లేకుండానే పోలీసులు తనను, తన భార్యాపిల్లలను అకారణంగా అడ్డుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గుడిలో మొక్కులు చెల్లించుకుంటున్న సమయంలోనూ తనను బలవంతంగా, అవమానకర రీతిలో అక్కడి నుంచి పంపించారని తెలిపారు.

## తెలంగాణ ప్రయోజనాలను వదులుకోం

గతంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా లిఖితపూర్వకంగా తెలిపారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు నీటి వాటాల్లో నష్టం జరిగిందని ఆరోపించారు. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ ప్రభుత్వం చుక్క నీరు కూడా వదులుకోదని.. తెలంగాణ నీటి హక్కుల కోసం సర్వశక్తులు ఒడ్డుతూ పోరాడుతున్నట్లు వివరించారు. నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమేనని అన్నారు. ఢిల్లీ సమావేశం గురించి మాజీమంత్రి హరీశ్ రావు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని ఉత్తమ్ సూచించారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 60, 70 టీఎంసీలను మాత్రమే వ్యవసాయానికి ఉపయోగించారని.. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ నేతలు తమను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఆదిత్యనాథ్ దాస్ గురించి పదేపదే మాట్లాడడం తగదన్న ఆయన... తెలంగాణ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నందుకే ఆదిత్యనాథ్ దాస్‌ను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకున్నట్లు వివరించారు. కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ సమావేశం దాదాపు రెండు గంటల ఈ భేటీ సాగింది. ఈ అంశంపై తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి 12 అంశాలు చర్చించాలని ప్రతిపాదించామన్నారు. పోలవరం నల్లమల్ల సాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టొద్దని స్పష్టం చేసినట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య పలు జల వివాదాలు ఉన్నాయి.. కృష్ణా, గోదావరి జలాలపై అనేక అంశాలు ఉన్నాయి, అందుకే సమావేశానికి వచ్చామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీ తన అజెండాను చెప్పలేదని.. తదుపరి సమావేశం సీడబ్ల్యూసీ నిర్ణయిస్తుందన్నారు.

## కెసిఆర్‌కు సిట్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటు లో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్ కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండగా..బంజారాహిల్స్ లోని నందినగర్ లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్ లోనే ఎలాంటి నోటీసులైనా..ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్ కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు.



## వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం గట్టుకాడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు అనంతరం వేద పండితులు దంపతులకు వేద ఆశీర్వాదాలు అందించారు అనంతరం భక్తులతో కలిసి వారు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు మహిళలు, యువకులు పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కోడంగల్లో శ్రీ శ్రీ శ్రీ మడెలేశ్వర స్వామి జయంతి ఘనంగా నిర్వహించిన రజక సంఘం నాయకులు

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### ప్రతి గృహంలో కులదైవం ఫోటో పూజా గదిలో ఉంచాలి



**వికారాబాద్, జనవరి 30( ప్రభాత సూర్య):** రజకుల కులదైవం శ్రీశ్రీశ్రీ మడెలేశ్వర స్వామి జయంతి కార్యక్రమం మొట్టమొదటి సారిగా కోడంగల్ పట్టణ కేంద్రంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. వికారాబాద్ జిల్లా కోడంగల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ , జిల్లా అధ్యక్షురాలు పర్సాపూర్ లక్ష్మీ అధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మడెలేశ్వర స్వామి జయంతి సందర్భంగా స్వామి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేయించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అన్నారం సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య , పర్సపూర్ లలిత, బషీరాబాద్ మండల అధ్యక్షులు మోహన్,గొటికె నాగేష్ . ఈసందర్భంగా జిల్లా అధ్యక్షురాలు పర్సాపూర్ లక్ష్మీ మాట్లాడుతూ స్వామి జయంతి రోజున ఊరూరా అంగరంగ వైభవంగా జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని , మడేల్ మాచయ్య జీవిత చరిత్ర ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని కోరారు. కులదైవం ఫోటోను కులస్తుల ఇంట్లో పూజగదిలో ఉంచి పూజలు చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ రజక కుల బంధువులను కోరారు.



## ఆదివారం రోజున మహాదేవుని ఆలయంలో భారీగా అన్నదానం

**పటాన్చెరు జనవరి 30ప్రభాత సూర్య:** మండలం లోని మహాదేవుని ఆలయం పటాన్చెరు చైతన్య నగర్ శివ స్వాములు మాట్లాడుతూ ఆలయ ధర్మకర్తలు శ్రీ గూడెం యాదమ్మ మైపాల్ రెడ్డి ఎమ్మెల్యే పటాన్చెరు శ్రీ గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి వారి పర్యవేక్షణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారి సహాయ సహకారాలతో భారీ ఎత్తున 1/2/26 ఆదివారం రోజున శ్రీ మహాదేవుని ఆలయంలో శివ స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది శివ స్వాములు అందరూ తప్పక రాగలరని కోరారు కోరుతూ చెప్పడం జరిగింది ఆలయ కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి రామకోటి ఉప అధ్యక్షులు బసవేశ్వర్ కోశాధికారి ప్రతాప్ కృష్ణ గౌడ్ సెక్రటరీ కుమార్ యాదవ్ జాయింట్ సెక్రటరీ కొమర గూడెం వెంకటేష్ సలహాదారులు కె నరసింహ చారి కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి ఎన్ సత్తయ్య నీరుడి రాములు రుద్రారం శంకర్ దప్పు యాదయ్య మాట్లాడుతూ దేవాలయంలో స్వాములు నిర్వహించుకుంటున్న పూజా కార్యక్రమాలకు మరి ఇంకా ఏ సహాయ సహకారాలకు అన్ని విధాలుగా పక్కన ఉండి చూసుకుంటున్నామని తెలిపారు.

## వీరారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ దగ్గర NSS క్యాంపు

### క్యాంపులో మాట్లాడుతున్న సర్పంచ్ తునికి లక్ష్మీరాంరెడ్డి



**ప్రభాత సూర్య యం.తుర్కపల్లి:** ఈరోజు వీరారెడ్డిపల్లి గ్రామ పంచాయతి దగ్గరచీూా క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి వార్డులో పరిశుభ్రత మరియు అవేర్నెస్,మరియు మెడికల్ క్యాంప్, మరియు ప్లాంటేషన్ ,కాంపిటీషన్స్ ,మరియు ఇంటింటి సర్వే నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఏడు రోజులపాటు నిర్వహించాలని నిర్ణయించారు, కావున గ్రామ ప్రజలు ఈ కారిక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ లక్ష్మీరాంరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తునికి లక్ష్మీరాశీరెడ్డి,ఉప సర్పంచ్ తాటికొండ నర్సింహులు,మరియు వార్డు సభ్యులు ఎయ్యముల కనకరాజు,వై నాగరాజు,మన్నె మహేష్ ,నల్ల మహేష్, పలువురు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు,.




# కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి సిపిఎం అభ్యర్థి యాదగిరిని గెలిపించండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 30( ప్రభాత సూర్య):** కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి 4వ వార్డులో పోటీ చేస్తున్నా సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరిని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శుక్రవారం పోచంపల్లి మున్సిపాలిటీలోని 4 వార్డు నుండి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి యాదగిరి వార్డులో భారీ ప్రదర్శన నిర్వహించి నామినేషన్ వేసి అనంతరం జరిగిన సభలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కష్టజీవులు, కార్మికులు, పేదలు, రైతులు సబ్బండ వర్గాలు బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి యాదగిరిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. యాదగిరి సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న తాగునీటి కోసం, మురికి కాల్వల కోసం, వీధిలైట్ల కోసం, అందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కావాలని జరిగిన ఉద్యమాల్లో ముందుండి పని చేశారని తెలిపారు. మూసీ నీరుకు ప్రత్యామ్నాయంగా కృష్ణ, గోదావరి జలాలను అందించాలని జరిగిన ఉద్యమాల్లో కూడా ముందుండి పని చేశారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కావాలని, ఉపాధి కూలీలకు మున్సిపల్ పట్టణంలో పనులు కల్పించాలని జరిగిన అనేక పోరాటాలు కూడా యాదగిరి నిర్వహించారని తెలిపారు. పోచంపల్లి మున్సిపల్ పట్టణం, 4వ వార్డు



సమగ్రాభివృద్ధి కావాలంటే సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరినే గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, పట్టణ, మండల కమిటీ సభ్యులు గూడూరు రాంరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, పత్తి బిక్షపతి, నోముల కృష్ణారెడ్డి, నెల్లకంటి జంగయ్య, సామ జంగారెడ్డి తోపాటు కళ్లెం ముత్యంరెడ్డి, నల్ల బాలయ్య, గుర్రు బాలయ్య, పోతగల రామచంద్రం, పెద్దల యాదయ్య, నాగమ్మ, మంగమ్మ, లక్ష్మి, సంపూర్ణ, లక్ష్మమ్మ, అనసూయ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

### కెఎన్ఎం కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి



**మిర్యాలగూడ జనవరి 29:-( ప్రభాత సూర్య):** అందరికీ అందుబాటులో ఉంటూ, విలువలతో కూడిన నాణ్యమైన విద్య కేవలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే లభిస్తుందని కెఎన్ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జునరెడ్డి అన్నారు. 2026-2027 విద్యా సంవత్సరంలో తమ డిగ్రీ కళాశాలో విద్యార్థులు చేరాలని చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా నేరెడుచర్ల, మిర్యాలగూడలలోని ఇంటర్మీడియేట్ కళాశాలలను సందర్శించిన ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్య భవిష్యత్తుకు పునాదని, ఆ పునాదిని బలంగా నిర్మించేది ప్రభుత్వ డిగ్రీ కళాశాలలేనన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సమగ్ర పాఠ్యప్రణాళిక, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయ సౌకర్యాలు, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, ఎన్ఎస్ఎస్. మొదలైనవన్నీ తమ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎన్సిసి సౌకర్యం కెఎన్ఎం కళాశాల ప్రత్యకతని, దీనిద్వారా ఉన్నతవిద్యలో, ఉద్యోగ సాధనలో రిజర్వేషన్ లబిస్తుందని విద్యార్థులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల పిఎం ఉషా (రుసా) క్రింద రూ.5 కోట్లతో కళాశాలకు నూతన భవనం, కంప్యూటర్లు, అన్ని రకాల ల్యాబ్ సౌకర్యాలు సమకూరాయని, నాణ్యమైన విద్య, ప్రభుత్వ స్కాలర్షిప్లు, ఉన్నత విద్య కొరకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, పోటీ పరీక్షలకు శిక్షణ, వ్యక్తిత్వ వికాస తరగతులు మొదలైనవన్నీ తమ డిగ్రీ కళాశాల ప్రత్యేకతలన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కళాశాలలో నిర్వహించబడుతాయన్నారు. విద్యను వ్యాపారంగా కాకుండా సేవగా భావించి పనిచేసేవి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలే కనుక, విద్యార్థులు తమ ఉజ్జ్వల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని విద్యార్థులకు సూచించారు. ప్రచారంలో కళాశాల అధ్యాపకులు రవీందర్, నాగరాజు, నరేష్, వెంకన్న పాల్గొన్నారు.



## యాదాద్రిలో చిన్న మేడారం జాతర సంబరాలు

### మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చిన యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం నాయకులు



**రాజపేట, జనవరి 30( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కుర్రారం గ్రామంలో సమ్మక్క సారలమ్మల జాతర సందర్భంగా మండలంలో చిన్న మేడారం చల్లూరి శివారులోని యాదాద్రి మేడారం లక్ష్మక్క పల్లి గ్రామంలో గురువారం సాయంత్రం సమ్మక్క గద్దపై చేరారు. బూరుగుపల్లి శివారులోని పులిగుట్ట నుంచి ప్రత్యేక పూజలు అనంతరం డబ్బు చప్పులతో శివసత్తుల పూనకాలు భక్తుల నినాదాలతో ప్రదర్శనగా తీసుకొచ్చారు. ఆలయం ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర వాహనాలసందడి కనిపించింది. మొక్కులు చెల్లించి నిలువెత్తు బంగారం సమర్పించారు. కుర్రారం గ్రామ నాయకులు తరిగొప్పుల నరసింహ,భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన సమ్మక్క సారమ్మల పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మాట మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి నాగపురి పుల్లయ్య, రాజపేట మండల కన్వీనర్ బోనాల వెంకటేష్ కో-కన్వీనర్ కట్కూరి వెంకటేష్, తవిటి కృష్ణమూర్తి, ఇంద్రపాల ఆంజనేయులు, దొమ్మాట వేణుగోపాల్, చలమలపల్లి లక్ష్మణ్, కందుకూరి రామచందర్ లు జిల్లా కుమ్మరి సంఘం నాయకుడు అందరూ హాజరై అమ్మవారి కృపకు పాత్రుడైనారు.

# బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వండి

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.. మార్కెట్ యార్డ్ ను సందర్శించి

## ట్రేడర్లు,కమిషన్ ఏజెంట్లు, మిల్లర్ల బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని అడిగారు





**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి మండలం చిట్యాల దగ్గర ఉన్న మార్కెట్ యార్డ్ మార్కెట్ లో సందర్శించి వేరుసెనగ ధాన్యరాశులను పరిశీలించి దిగుబడి,మద్దతు ధర ఎలా ఉంది అని మహిళా రైతులతో అడిగి తెలుసుకున్నారు.మహిళా రైతులు ఈ సంవత్సరం దిగుబడి పెరిగిందని మద్దతు ధర కూడా సంతృప్తికరంగా వచ్చిందని మీ హాయంలో పుష్కలమైన సాగునీళ్ళు రావడం వల్లే సాధ్యం అయిందని తెలిపారు హమాలీ,దడవాయి,చాట కూలీలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ట్రేడర్లతో సమావేశమై పలు విషయాలు చర్చించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ట్రేడర్స్,కమిషన్ ఏజెంట్లు, మిల్లర్లు, హమాలీ, దడవాయి చాట కూలీల,రైతులను తమ,తమ వార్డులో ఉన్న బి.ఆర్.ఎస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు సానుకూలంగా స్పందించిన వాళ్ళ తమరి హయాములో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కచ్చితంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వండి . మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మార్కెట్ యార్డ్ ను సందర్శించి ట్రేడర్లు,కమిషన్ ఏజెంట్లు, మిల్లర్ల బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని అడిగారు వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి వనపర్తి మండలం చిట్యాల దగ్గర ఉన్న మార్కెట్ యార్డ్ మార్కెట్ లో సందర్శించి వేరుసెనగ ధాన్యరాశులను పరిశీలించి దిగుబడి,మద్దతు ధర ఎలా ఉంది అని మహిళా రైతులతో అడిగి తెలుసుకున్నారు.మహిళా రైతులు ఈ సంవత్సరం దిగుబడి పెరిగిందని మద్దతు ధర కూడా సంతృప్తికరంగా వచ్చిందని మీ హాయంలో పుష్కలమైన సాగునీళ్ళు రావడం వల్లే సాధ్యం అయిందని తెలిపారు హమాలీ,దడవాయి,చాట కూలీలను ఆప్యాయంగా పలక రించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ట్రేడర్లతో సమావేశమై పలు విషయాలు చర్చించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ట్రేడర్స్,కమిషన్ ఏజెంట్లు, మిల్లర్ల, హమాలీ, దడవాయి చాట కూలీల,రైతులను తమ,తమ వార్డులో ఉన్న బి.ఆర్.ఎస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు సానుకూలంగా స్పందించిన వాళ్ళ తమరి హయాములో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కచ్చితంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభ్యర్థులు పాల్గొన్నారు.



## రైతులు గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, జనవరి 30:- (ప్రభాత సూర్య):** పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం సీత్యాతండా గ్రామ పంచాయతీ సక్రం నాయక్ తండలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని తుంగపాడు పశు వైద్యాధికారి డాక్టర్ చింతా జ్ఞానేశ్వర్ ప్రసాద్ నిర్వహించారు. వైద్య శిబిరంలో 80 గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించి పలురకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని ఉచితంగా మందులను అందించారు. శిభిరంలో 45 దూడలకు నట్టల నివారణ మందులను త్రాగించినారు ఈ సందర్భంగా రైతులను వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనావత్ రవినాయక్, ఉప సర్పంచ్ మంగ్యా నాయకర్, తుంగపాడు మండల పశు వైద్యాధికారి చింత జ్ఞానేశ్వర్ ప్రసాద్, త్రిపురారం పశువైద్యాధికారి డాక్టర్ సిహెచ్ నాగేందర్, ఎల్ఎస్ఎలు నాగేందర్, శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, సహాయకులు నరసయ్య, గోపాలమిత్రలు సందీప్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుటుంబ సభ్యులు మూడు వార్డులలో నామినేషన్





**మిర్యాలగూడ జనవరి 30:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఆఖరు రోజు శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుటుంబ సభ్యులు ముగ్గురు వార్డు అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి 39వ వార్డు, పెద్ద కుమారుడు బత్తుల సాయిప్రసన్నకుమార్ రెడ్డి 40వ వార్డు నుండి, 28వ వార్డు నుండి చిన్నకుమారుడు బత్తుల గణేష్ ఈశ్వర్ రెడ్డి పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేశారు. మునిసిపల్ చైర్మన్ పదవి మహిళా జనరల్ రిజర్వేషన్ కావడంతో సతీమణి మాధవిని వార్డు అభ్యర్థిగా నిలబెట్టారా అని అనుకుంటున్నారు. ఇందులో చైర్మన్ కావాలని పలువురు కోరుతున్న ఎలక్షన్ నిర్వహణ, నియంత్రణ చేసే సత్తా ఎవరిలో లేదనో తన కుటుంబ సభ్యుల ఎన్నికల బరిలో దింపినట్టు తెలుస్తుంది.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి9వ వార్డును అభివృద్ధి చేస్తా

**జై జవాన్ జై కిసాన్ నా నినాదం**

**పైడి శ్రీధర్ గుప్తా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి**



**ప్రభాత సూర్య నర్సాపూర్ జనవరి 30:** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్ గుప్తా వినూత్నంగా నామినేషన్ దాఖలు చేశారు. సాధారణ వాహనాలకు భిన్నంగా ఎడ్లబండి పై భారీ ఊరేగింపుతో పట్టణ ప్రధాన రహదారిపై నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అయితే రైతులకు రైతంగ సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సంకేతాన్ని ఇవ్వడానికి ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన నామినేషన్ వేయడానికి వినూత్న రీతిలో వచ్చిన పద్ధతిని పట్టణ ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని 9వ వార్డులో కౌన్సిలర్ గా గెలిపించినట్లైతే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 9వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్తా అన్నారు. శుక్రవారం నాడు నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లో తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈసారి నాకు అవకాశం ఇస్తే అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణాలు, వంటి అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి సహకారంతో అభివృద్ధినిధులు తీసుకొచ్చి 9వ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. అంతేకాకుండా తొమ్మిదో వార్డు ప్రజలకు నేను నాయకునిగా కాకుండా సేవకునిగా భావించాలని, 9వ వార్డులో అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించి సేవ చేసే అవకాశం ఇచ్చి నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారన్న ధీమాను శ్రీధర్ గుప్తా వ్యక్తం చేశారు. నామినేషన్ కు ముందు నర్సాపూర్ పట్టణంలో భాజా భజంత్రీలతో ఎడ్ల బండి పై భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు.

## అభివృద్ధి, నీతివంతమైన పాలన, కోసం సిపిఎం అభ్యర్థులను గెలిపించండి...

- జిన్నారం మున్సిపల్ మూడో వార్డులో సిపిఎం అభ్యర్థి నామినేషన్..
- సుత్తి కొడవలి చుక్క గుర్తుకే ఓటేయండి..
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కే రాజయ్య విజ్ఞప్తి.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 30 :** జిన్నారం మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో కమ్మరి గోవర్ధన్ సిపిఎం అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగినది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే రాజయ్య మాట్లాడుతూ అభివృద్ధి కోసం ,నీతివంతమైన పాలన కోసం, ప్రజా పోరాటాల కోసం సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, సుత్తి కొడవలి చుక్క గుర్తుకు భారీ మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. సిపిఎం అభ్యర్థులు గెలవడం ద్వారానే స్థానిక సంస్థల్లో ఆదర్శవంతమైన పాలన, అవినీతి లేని పాలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు.అలాగే స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తులు సిపిఎం అభ్యర్థులని ఆయన అన్నారు. సిపిఎం అభ్యర్థులు నిజాయితీగా ప్రజలకు సేవ చేస్తారని, నిత్యం అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. వార్డులలో మున్సిపల్ లో రోడ్లు, మంచినీళ్లు, ఇండ్లు ఇళ్ల స్థలాలు, పింఛన్లు తదితర సమస్యల పరిష్కారం కోసం సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం గెలిపించడం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, వాజిద్ అలీ, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి బిల్లులపై మండిపడ్డ

### బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ



**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** లెక్కా పత్రం లేని నీటి బిల్లులు, వాటిపై అదనపు రుసుములు కట్టాలని ప్రజలను ఒత్తిడి చేయడం తగదని బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు. శుక్రవారం ఈ మేరకు జలమండలి అవలంబిస్తున్న దుశ్చర్యలకు విరుద్ధంగా వివిధ రకాల నినాదాలతో కూడుకున్న ప్లకార్డు లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రకారం ప్రజలకు త్రాగు నీటి వ్యవస్థ చట్టబద్ధతతో కూడుకున్న హక్కని అన్నారు. వనరులు అందుబాటులోకి తేవడం ప్రజా స్వామ్య ప్రభుత్వం బాధ్యత అని అందుకు విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం 18 వ డివిజన్ జలమండలి అధికారులు గడచిన ఐదు సంవత్సరముల కాల పరిమితికి సంబంధించిన రుసుము కట్టమనడం బాధకరమన్నారు. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి సామాన్య ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలన్నారు. ఈ విషయమై పలువురు జలమండలి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండ పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యవసానంగా గురువారం పురజనుల కార్యాచరణ కమిటీ, అసంఖ్యాక స్థానిక ప్రజానీకంతో పాటు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ స్వామి, సిద్ధప్ప, రవికాంత్ రెడ్డి, సాయి రెడ్డి, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, స్థానిక నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున కలసి కట్టుగా నినాదాలు చేస్తూ శాంతియుత నిరసన తెలిపారు. 18 వ డివిజన్ జలమండలి జనరల్ మేనేజర్ అధికారి గడ్డం శ్రీనివాస్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### మండల విద్యాధికారి ఈ.గురువారావు

**చౌటుప్పల్.జనవరి 30. ప్రభాత సూర్య :**ఉవిద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని మండల విద్యాధికారి ఈ గురువారావు అన్నారు. శనివారం చౌటుప్పల్ మండలం, తంగడపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భార్గవి ఆధ్వర్యంలో సి.ఎం.ఎస్ కప్ -2026 మండల,మున్సిపాలిటీ క్రీడోత్సవాలకు విద్యాధికారి ఈ.గురువారావు, ఎంపీడీవో ఆఫీస్ సూపరింటెండెంట్ విజయ్ ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ గురువారావు మాట్లాడుతూ... విద్యార్థులు క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించి వారి చేతులమీదుగా బహుమతులను అందజేశారు.క్రీడల ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏ లింగయ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పి కృష్ణమూర్తి, మట్టయ్య, కవిత,శ్రీదేవి,సునిత, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా: మంజుల రామకృష్ణ యాదవ్



**ప్రభాత సూర్య వనపర్తి ప్రతినిధి:** కొత్తకోట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో కౌన్సిలర్ గా గెలిపించినట్లైతే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 5వ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంజుల రామకృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం కొత్తకోట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లో తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఐదవ వార్డులో అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పెన్షన్లు వంటి అభివృద్ధి పనులు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో చేస్తానని అన్నారు. అంతేకాకుండా 5వ వార్డు ప్రజలు అందరూ నన్ను సేవకురాలిగా భావించాలని, అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మీ అందరి సమస్యలు పరిష్కరించి అందుబాటులో ఉండి సేవ చేసే అవకాశం వచ్చినందున నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారన్న ధీమాను అభ్యర్థి మంజుల రామకృష్ణ యాదవ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతలపల్లి బాబు రెడ్డి.రాములు యాదవ్.తిరుపతి యాదవ్. గోపి. తదితరులు పాల్గొన్నారు

# గొర్రెల, పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు

**మార్తాడు గ్రమంలో పశు ఆరోగ్య శిబిరాలను ఆకస్మిక తనిఖీ చేసిన పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ భూపాల్ రెడ్డి ..పాడి పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**



**గార్లదిన్నె, జనవరి 30(ప్రభాత సూర్య):** రాష్ట్రవ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి పశు ఆరోగ్య శిబిరాలను తనిఖీ చేయడానికి పశు సంవర్ధక శాఖ హెడ్ ఆఫీస్ విజయవాడ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె భూపాల్ రెడ్డి శుక్రవారం అనంతపురం జిల్లాలో జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరం ను తనిఖీ చేయడం జరిగింది. గ్రామం వెలుపల ఎక్కడో అడవిలో ఉన్న గొర్రె మందలను సైతం వీక్షించడానికి డాక్టర్ కె భూపాల్ రెడ్డి ఎటువంటి ఇబ్బంది పడకుండా ఓపికతో సందర్శించడం జరిగినది. అక్కడ గొర్రెల మందల యొక్క గొర్రెల కాపరులతో మాట్లాడి గొర్రెల యొక్క ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది. తర్వాత పశు ఆరోగ్య శిబిరాల సందర్భంగా గొర్రెల సంరక్షణార్థం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్నటువంటి మందులను, టీకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని గొర్రెల కాపరులకు సూచించడం జరిగినది. తర్వాత ఆ గ్రామములో పెరటి కోళ్లకు ముందు జాగ్రత్తగా కొక్కెర తెగులు లాంటి వ్యాధులు రాకుండా వేస్తున్నటువంటి టీకాలను పర్యవేక్షించడం జరిగినది. తరువాత గ్రామంలోని పాడి పశువులకు, దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు తాపుతున్నటువంటి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాడి రైతులతో అయిన మాట్లాడుతూ.. పశు ఆరోగ్య శిబిరాల సందర్భంగా ప్రభుత్వం పాడి పశువుల లన్నింటికీ ఉచితంగా నట్టల నివారణ మందులు ఇస్తున్నదని, ఈ మందులు మీ పాడి పశువులకు, దూడలకు వినియోగించుకోవడం వలన వాటి శరీరంలో ఉన్నటువంటి పరాన్న జీవు లైనటువంటి ఏలిక పాములు, జలగలు, బద్దె పురుగులు వీటి భారి నుండి పశువును రక్షించుకొని తద్వారా అధిక పాల దిగుబడి పొందేటువంటి అవకాశం ఉందని, అంతేకాక ఇటువంటి మందులు తాపడం వలన దూడలలో మరణ శాతాన్ని నివారించుకొనవచ్చునని రైతులకు తెలియజేయడం జరిగినది. అంతేకాకుండా ఆ గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి 12 జబ్బు బారిన పడినటువంటి పశువులకు ఉచితంగా వైద్యం అందించడం జరిగినది, తర్వాత 2 ఎదలో ఉన్నటువంటి పశువులకు లింగ నిర్ధారిత వీర్య ధారణ చేయడం జరిగినది. 20 పశువులకు చూడి పరీక్షలు నిర్వహిచారు.గ్రామంలోని 3450 గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగినది మరియు గ్రామంలోని 475 పశువులకు, 107 దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమలో డైవిజనల్ ఉపసంచాలకులు డాక్టర్ రమేష్ రెడ్డి , జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, కార్యనిర్వహణాధికారి డాక్టర్ వెంకటేష్ , సింగనమల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం,మండల పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ మైథిలి, రాఘవి, భరత్, రామాంజనేయులు, నాగరాజు, స్వరూప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్‌లోని 100 ఫీట్ రోడ్‌లో ఉన్న ప్రమాదాలకు గురయ్యే ప్రాంతంలో శుక్రవారం రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ గుడ్ సమారిటన్ పథకం గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏడీసీపీ జి. హన్మంతరావు, ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి గుడ్ సమారిటన్ పథకం కింద రూ.5వేల నగదు బహుమతి, చట్టపరమైన రక్షణ ఉంటుందని తెలిపారు. ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.


## 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన ఏర్పుల పరమేష్



**చిట్యాల, జనవరి 30(ప్రభాత సూర్య):** చిట్యాల మున్సిపాలిటీ లోని మున్సిపల్ ఎలక్షన్ లో భాగంగా 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా ఏర్పుల పరమేష్ నామినేషన్ దాఖలు చేశారు ఈ నామినేషన్ ర్యాలీలో ఇంచార్జ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ మాజీ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుటుంబ సభ్యులు మూడు వార్డులలో నామినేషన్

### చైర్మన్ అభ్యర్థిగా తన వర్గానికి రావాలని వ్యూహం





**మిర్యాలగూడ జనవరి 30:-** (ప్రభాత సూర్య) మిర్యాలగూ డ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఆఖరు రోజు శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుటుంబ సభ్యులు ముగ్గురు వార్డు అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి 39వ వార్డు, పెద్ద కుమారుడు బత్తుల సాయిప్రసన్నకుమార్ రెడ్డి 40వ వార్డు నుండి, 28వ వార్డు నుండి చిన్నకుమారుడు బత్తుల గణేష్ ఈశ్వర్ రెడ్డి పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేశారు. మునిసిపల్ చైర్మన్ పదవి మహిళా జనరల్ రిజర్వేషన్ కావడంతో సతీమణి మాధవిని వార్డు అభ్యర్థిగా నిలబెట్టారా అని అనుకుంటున్నారు. ఇందులో చైర్మన్ కావాలని పలువురు కోరుతున్న ఎలక్షన్ నిర్వహణ, నియంత్రణ చేసే సత్తా ఎవరిలో లేదనో తన కుటుంబ సభ్యుల ఎన్నికల బరిలో దింపినట్టు తెలుస్తుంది.

## గాంధీజీకి ఘన నివాళులు - డాక్టర్ కేశవులు ముదిరాజ్

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణం రామగిరి కేంద్రంలో శుక్రవారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ కేశవులు ముదిరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువతి యువకులు శాంతి మార్గంలో నడుచుకోవాలని తమ కలలను సహకారం చేసుకోగలరని కోరారు ఈ కార్యక్రమంలో రమేష్, మహేష్ జాంగిర్, సతీష్, క్రాంతి యాదవ్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



# యలమంచి ఉదయ్ కిరణ్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : సామాజిక మార్పు దిశగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ అంకితభావం తో సామాజిక సంక్షేమం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిరంతర ప్రజాసేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ తన అంకితభావాన్ని మరోసారి చాటింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉదయ్ కిరణ్ జన్మదిన సందర్భంగా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజానీకం వారి ట్రస్ట్ నిరంతరం నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, పల్లె నుంచి పట్టణ స్థాయి వరకు సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ సభ్యులు శ్రీ గోకినపల్లి రమేష్ ట్రస్ట్ చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో ఫలాల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు (మెగా మెడికల్ క్యాంపులు) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, మందులు, డయాగ్నస్టిక్ సేవలు, ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను వివరించారు.అలాగే వికలాంగ పిల్లలకు సహాయ కార్యక్రమాలు, వికలాంగులకు ఆహారం మరియు పుస్తకాల పంపిణీ, పేద కుటుంబాలకు బెడ్‌షీట్‌ల పంపిణీ, విద్యార్థులకు ఆర్థిక సహాయం, యువత క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చేలా అవార్డులు, క్రీడా సామగ్రి పంపిణీ, మహిళా దినోత్సవ వేడుకలు, సామాజిక అవగాహన కోసం క్యాలెండర్ పంపిణీ, జిహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆహార పంపిణీ, వేసవి కాల ఉపశమన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గాను యలమంచి ఉదయ్ కిరణ్ కి సేవా రత్న నేషనల్ అవార్డు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ అందించిన బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు, డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం వంటి అనేక ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయని ఈ సందర్భంగా తెలిపారు.సామాజిక సేవతో పాటు పార్టీ కార్యక్రమాల్లో కూడా ట్రస్ట్ సభ్యులు చురుకుగా పాల్గొంటున్నందుకు నాయకులు ప్రశంసలు వ్యక్తం చేస్తూ, సంస్థాగత నాయకత్వం మరియు సామాజిక బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ సేవలను కొనియాడారు. మియాపూర్ ప్రజలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కామినేని వాసు, కే.వి. రావు, రాహుల్, కృష్ణ, గోకినపల్లి రమేష్, వంశీ, ప్రవీణ్, సాయి, రత్నచారి, వినోద్, వినయ్, సాయి నిఖిల్, రాజేష్, శివ, ఢిల్లీ సాయి, గోపీ, ప్రసాద్, రాజు, గురువు, దేవేందర్, నాని, దినేష్ గౌడ్, కార్తిక్, కేశవ రావు, మూర్తి గారు, శ్రీకాంత్, సరార్, నరేష్, స్వామి, అనిల్, భాస్కర్, నాయుడు, సత్య, పండు, విశాల్, సాయి, వాసు, శంకర్, సుబ్బారాయుడు, గోపీనాథ్, సుబ్బారెడ్డి, రత్నాకర్, వెంకటేశ్వర రావు, వీరభద్ర రావు, వెంకట్ నాయుడు, నవీన్, బలమురళి, శ్రీనివాస్, చిరంజీవి, సతీష్, సుబ్బు, ధర్మ, శ్రీకాంత్ రెడ్డి, ప్రణీత్, శ్రీకాంత్ కొమ్మినేని, రవి, హనుమంత్, గీత గారి, రామ, కోటేశ్వర రావు, శివాజీ, బుచ్చిబాబు, వంశీ కృష్ణ, సర్దార్, హరి, అరవింద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి తోటలపై ఎక్సైజ్,టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 30:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని పంచగామ శివారులో ఓ ఆశ్రమం వద్ద అక్రమంగా గంజాయి సాగు చేస్తున్నారనే రహస్య సమాచార మేరకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ ఆదేశాలతో ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ చంద్ర ఆధ్వర్యంలో అక్కడ తనిఖీలు చేయగా 100కు పైగా గంజాయి మొక్కలు, ఎండు గంజాయి. గంజాయి విత్తనాలు లభించాయని ఆయన తెలిపారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో 2,50,000 ఉంటుందని సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ దుబ్బాక శంకర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. నిందితున్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి సాగు చేస్తే మాకు సమాచారం అందిస్తే వివరాలు గొప్పగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో సంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, నారాయణఖేడ్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా జాతిపితకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు జనవరి 30ప్రభాత సూర్య:** మండలం లోని జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్కులో గల గాంధీ మహాత్ముడి కాంస్య విగ్రహానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. భవిష్యత్తు తరాలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో మహాత్ముడి విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సందర్శకులను ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజార్....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో చత్తీస్గర్డ్ రాష్ట్రం వారు నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ కి సందర్శకులనుండి మంచి స్పందన వస్తుంది. ఆర్టిఫిషల్ జ్యువలరీ, మెటల్ జ్యువలరీ, మూరల పెయింటింగ్ జ్యువలరీ, టెర్రకోట జ్యువలరీ, గోండ్ పెయింటింగ్ , డ్రెస్ మెటీరియల్స్, చీరలు మరెన్నో అందుబాటులో ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కథక్ మరియు కూచిపూడి నృత్యాలు అలరించాయి. శ్రీమతి యోగిని శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో గణేష్ వందన, కృష్ణ భజన, దుర్గ దేవి, స్తుతి, తరణ, త్రివత్, తుమరి, సర్గం, కృష్ణ వంద అంశాలను షనాయా, అనన్య, సాయిని, అన్వి, శాన్వి, రూపాలు, సుచిస్మితా, భవ్య, మిహిక, అనేక, వాణి, ఈషా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి భావన దీప్తి గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్లోకాలు, జతిస్వరం, గణపతి ప్రార్ధన, శబ్దం, అన్నయ్య కీర్తనలు, తరంగం , తిల్లాన అంశాలను కళాకారులూ పూర్వి స్కంద, సంజన, రక్షాకరీ, చరిత, అక్షయ లక్ష్మి, సాచి, ప్రియాంక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహణ..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ముజఫర్ అహ్మద్ నగర్ లో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నైపుణ్య డాక్టర్స్ రోగనిర్ధారణలు రక్త పరీక్షలు, కంటి, దంత వివిధ సమస్యలపై పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎముకల నైపుణ్య డాక్టర్, ప్రసూతి నైపుణ్య డాక్టర్స్, కంటి, పంటి వైద్య నిపుణులు మరియు జనరల్ మెడిసిన్ డాక్టర్స్ సమస్త ప్రతినిధులు ఎంసిపిఐయు గ్రేటర్ హైదరాబాద్ సహయకార్యదర్శి తుడుం అనిల్ కుమార్ బస్తీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## నల్గొండలో యూనిమనీ అవాయిజ్ మనీ బ్యాంకు ప్రారంభం - సీఈఓ అమిర్ నాగమి



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలో రోడ్డులో గల ట్రెండ్స్ షోరూమ్ సమీపంలో శుక్రవారంయూనిమనీ అవాయిజ్ మనీ బ్యాంకు ను ఫౌండర్ సీఈఓ అమీర్ నాగమి, కృష్ణన్, శ్రీనివాస్ రెడ్డి, రాజులు ఘనంగా ప్రారంభించారు. నల్గొండ పట్టణంలో మొదటి బ్రాంచ్ ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషకరంగా ఉందని పట్టణ, గ్రామీణ ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు మరియు వ్యాపారవేతలు ఇతర దేశాలకు పోవాలన్నప్పుడు అక్కడ కరెన్సీ అవసరం కావున ఆ దేశ కరెన్సీని ఈ బ్యాంకు ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుంది. బంగారం తాకట్టు, విదేశీ కరెన్సీ మార్పిడి, ఎడ్యుకేషన్ రుణాలు మొదలగు వాటిని ఈ యొక్క బ్యాంకు సమీకరిస్తుంది, సహాయపడుతుంది కావున ఈ శుభ సందర్భంగా సద్వినియోగం చేసుకొని మీ కలలను సహకారం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మనీ అవాయిస్ మనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు జనవరి 30ప్రభాత సూర్య:** మండలం లోని ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ డివిజన్ కి చెందిన కడాలి రాజేశ్వరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో రాజేశ్వరి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# ఆధునిక వాస్తవిక కల్పన నవల గీతం

## కీలకోపన్యాసంలో పేర్కొన్న జేఎన్ యూ ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్





**పటాన్చెరు జనవరి 30ప్రభాత సూర్య:** మండలం లోని భారతీయ నవల, సామాజిక వాస్తవికత, సామూహిక అనుభవంతో వేళ్లూనుకుందని, ముఖ్యంగా ఆధునిక వాస్తవిక కల్పనగా న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల చర్చాగోష్ఠిలో శుక్రవారం ఆయన కీలకోపన్యాసం చేశారు. సాహిత్యం అనే భావనను ఒక పరిమిత అభ్యాసంగా పేర్కొంటూ, ఇది స్థిర నిర్వచనాలను నిరోధించి, ఉన్నత వర్గాల మధ్య ఉంటుందని అన్నారు. సాహిత్యం గత శతాబ్దంన్నర కాలంలో పరిణామం చెందుతూ, ప్రజాక్షేత్ర విశ్వాసంపై ఆధారపడి, అనామక పాఠకులను ఉద్దేశించిందని చెప్పారు. భౌతిక, సామాజిక, సౌందర్యేతర పరిస్థితుల ద్వారా రూపొందించిన ఆధునిక నిర్మాణంగా ఇది ఉద్భవించిందన్నారు. సాహిత్యం యొక్క ఈ అవగాహన సమకాలీన కాలంలో గణనీయమైన పరివర్తనకు గురవుతోందని స్పష్టీకరించారు. మలయాళ సాహిత్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ముఖ్యంగా సి.అయ్యప్పన్, దళిత రచయిత రచనలను ఆయన ప్రస్తావించారు. 'పగటిపూట', 'రాత్రిపూట' కథనాల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. ఈ రచనలు కేరళలో, ముఖ్యంగా కుట్టనాడ్ వంటి ప్రాంతాలలో కుల అణచివేత, సౌందర్య బానిసత్వం, సామాజిక బాధల చరిత్రలను ఎలా ప్రేరేపిస్తాయో ప్రొఫెసర్ కుమార్ వివరించారు. ఈ కథనాలు సమూహం యొక్క పరిశు భ్రమైన, లేదా జాతిపరమైన ప్రాతినిధ్యాలను ఎలా ప్రతిఘటిస్తాయో, సమ్మిళితత్వం, సామాజిక ఊహ యొక్క ఆధిపత్య భావనలను సవాలు చేసే సంక్లిష్టమైన, మూర్తీభవించిన సామాజిక అనుభవాలను ఎలా ఎలుగెత్తి చాటుతాయో విశ్లేషించారు. తొలుత, డాక్టర్ జోమీ అబ్రహం, అతిథిని పరిచయంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ వివరణతో ముగిసింది. జీఎస్ హెచ్ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ ధరు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రశ్నించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.




## యాగ శాలలో అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం



**తుర్కయంజాల్,జనవరి 30, ప్రభాత సూర్య :** మహా రుద్ర సహిత సహస్ర చండీ యాగంలో భాగంగా శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం మెళ్ళూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో మూడవ రోజు శుక్రవారం ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని రాగన్నగూడ లో ఏర్పాటు చేసిన యాగ శాలలో రేణుకా జమదగ్ని కళ్యాణ మహోత్సవం, లక్ష్మి నారాయణ హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ యాగంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి లు పాల్గొని శ్రీ రేణుక అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల చేత హోమాలు,యజ్ఞాలు నిర్వహించారు.ఈ యాగంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోషిక ఐలయ్య,సామ భీమ్ రెడ్డి,కొంతం వెంకట్ రెడ్డి (జానీ),ఎలిమినేటి నరసింహారెడ్డి,కడారి శ్రీశైలం యాదవ్,బచ్చిగల్ల రమేష్,కొత్త రాంరెడ్డి,ధార వెంకటేష్,కాంచనమి దాస్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ వరం

**లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**




**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న గంగాధర్ తండ్రి భరత్ వయస్సు 54 సంవత్సరాలు పక్షవాతం సమస్యతో రాందేవ్ రావు ఆసుపత్రిలో హాస్పిటల్ లో చేరడం జరిగింది. భరత్ కూకట్ పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో సంప్రదించగా వారికి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయగా వారికి 160,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా ఆ సీఎంఆర్ఎఫ్ లెటర్ ను కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా శుక్రవారం హేమదుర్గ భవన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో గంగాధర్ కుమారుడు భారత్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వెంకటేష్, పాల్గొన రావు, సలీం, అబ్దుల్లా, సాయి తులసి, బాలరాజు ,రవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ దంపతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## 4వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఉదర శంకర్

**శివ స్వాములతో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేసిన ఉదరి శంకర్**



**సూర్య ప్రతినిధి చౌటుప్పల్ :-** చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి పరిధిలో గల 4 వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా శివ స్వాములతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉదరి శంకర్ మాట్లాడుతూ 4వ వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని కేంద్ర ప్రభుత్వం అందించే నిధులు చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి చెంది సస్యశ్యామలమవుతుందని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందిందని నాలుగో వార్డ్ ప్రజలు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

## ఆదరించండి.. మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి: భీమ చంద్రకాంత్

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి.... :** వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన భీమ చంద్రకాంత్ మున్సిపల్ ఎలక్షన్ లో భాగంగా 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీడీవో ఆఫీస్ లో భీమ చంద్రకాంత్ నామినేషన్ దాఖలు చేశారు అనంతరం ప్రచారంలో నన్ను మీరందరూ ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 8వ వార్డు అభ్యర్థి ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం భాగంగా 8వ వార్డు లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది అని వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 8 వ వార్డు ను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో అనేక రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఆ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని బీమ చంద్రకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథం శంకర్.విజయ్ తదితరులు పాల్గొన్నారు



## పోస్టల్ ఫ్రాంచైజీలకు దరఖాస్తుల ఆహ్వానం

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ డివిజన్ పరిధిలో ప్రజలకు పోస్టల్ సేవలను మరింత చేరువ చేసేందుకు ఫ్రాంచైజీలకు ఇస్తున్నట్లు నల్గొండ డివిజన్ సూపర్డెంట్ పోస్ట్ ఆఫీస్ సంతోష్ కుమార్ నరహరి తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. ఆసక్తి ఉన్నవారు ఇండియా పోస్టల్ వెబ్సైట్లో నోటిఫికేషన్ వివరాలు పూర్తిగా తెలుసుకోవచ్చని 18 ఏళ్లు నిండి ఇంటర్మీడియట్ పూర్తి అవి బేసిక్ కంప్యూటర్ నాలెడ్జి ఉన్నవారికి బుకింగ్ ఫ్రాచేంజ్లకు తీసుకొనుటకు అర్హులు పదవ తరగతి విద్యార్థులతో డెలివరీ బాయ్ పోస్టులకు అర్హులని తెలిపారు

## గాంధీ ఆశయ సాధనకు పని చేయాలని

### బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగీర్ సర్కిల్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** మహాత్మా గాంధీ నేటి యువతకు ఆదర్శనీయుడని బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగీర్ సర్కిల్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ అన్నారు. శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైదర్ షాకోట్ 123 వ డివిజన్లో కస్తూరిబా ట్రస్ట్ లో మహాత్మా గాంధీ, కస్తూరిబా గాంధీలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ అహింస మార్గం, సత్యం మరియు దేశ సేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత,ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు, దేశ స్వతంత్రం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను యువత తప్పకుండా అనుసరించాలని పిలుపునిచ్చారు,సమాజంలో శాంతి, సమానత్వం,సౌభ్రాతృత్వం నెలకొనాలంటే గాంధీజీ బోధించిన విలువలను ఆచరణలో పెట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, నాయకులు శాంతి కుమార్, నవీన్ ముద్రాజ్, శ్యాముల్, చందర్రావు, బలవంత్, చంద్రశేఖర్, మాలీక్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ స్లాబ్ నిర్మాణ పనుల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** బండ్లగూడ జాగీర్ లో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ అన్నారు. 18 వ వార్డు ఎర్రకుంట తండాలో సేవాలాల్ మహారాజ్ గుడికి స్లాబు వేయడంతో ఈ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీలత సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి ఇప్పటివరకు కృషి చేశానన్నారు. ఈ మేరకు సేవాలాల్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకరి సురేష్ గౌడ్, బుగ్యా నాయక్, గోపాల్, స్వామి నాయక్, దేశ్యా నాయక్, బాలాజీ నాయక్, శంకర్ నాయక్, విట్టల్ నాయక్, గోపాల్ రాథోడ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికలలో 48 వార్డులకు 327 మంది అభ్యర్థులు 507 నామినేషన్ల దాఖలు





**మిర్యాలగూడ జనవరి 30:-** (ప్రభాత సూర్య) మునిసిపల్-2026 సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ గడువు చివరి రోజు శుక్రవారం నామినేషన్లు వివిధ పార్టీలు, స్వతంత్రుల నుండి పోటీ చేసే అభ్యర్థులు దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు 327 మంది అభ్యర్థులు 507 నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి 4 నామినేషన్లు, రెండోరోజు 176 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 507 నామినేషన్లు 48 వార్డులకు దాఖలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ఐదుగురు, 56 మంది బిజెపి, ఐదుగురు బీఎస్పీ, 11 మంది సిపిఎం, 213 మంది కాంగ్రెస్, ఒకరు ఏఐఎంఐఎం, 139,బిఆర్ఎస్, ఇద్దరు టిడిపి, 19 మంది ఎన్నికల సంఘం ఇతర గుర్తింపు పొందిన పార్టీల, 56 మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారని సహాయ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీ పై కాషాయం జెండా ఎగరవేస్తాం

### కాంగ్రెస్,బిఆర్ఎస్ రెండు నాణనికి బొమ్మ బొరుసు లాంటివి.

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**ప్రభాత సూర్య నర్సాపూర్ జనవరి 30 :** మెదక్ జిల్లా నర్సాపూర్ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులతోనే మార్పు సాధ్యమైతుందని ఎంపీ రఘునందన్ అన్నారు. పార్టీ ఒక మెసేజ్ ఇస్తే,ప్రజల నుండి కూడా దానికి సానుకూలమైన స్పందన కనబరుస్తున్నారని అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో ఒక ప్రత్యేకత ఉందని పదేళ్లు కాంగ్రెస్ కండువా కప్పుకుని పాలించినోళ్లు ఈరోజు గులాబీ కండువా కప్పుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్యన ఉన్నటువంటి సంబంధం వీణావానిలా సంబంధమని ఆయన గుర్తు చేశారు. ప్రపంచంలో ఉన్న ఏ డాక్టర్ కూడా వీణావానిల సంబంధాన్ని విడదీయలేకపోతున్నారో అదే వీరి సంబంధమని అన్నారు. ఓ మంచి పాలన జరగాలంటే అది కేంద్రం ఇచ్చినటువంటి నిధుల ద్వారానే జరుగుతుందని అది నరేంద్ర మోడీ ఆశీర్వాదంతో జరుగుతుందని ఆయన కరాకండిగా తెలియజేశారు. ఇకపోతే ఒక్కసారి, రెండుసార్లు, మూడుసార్లు, నాలుగు సార్లు ఎమ్మెల్యేలై, మంత్రులై అవసరాల కొరకు పార్టీలు మారుతున్నరు. తప్ప నియోజకవర్గ మార్పు కోసం,ఏలాంటి అభివృద్ధి కోసం కాదని అన్నారు. ఇకపోతే టిఆర్ఎస్ పార్టీ నుండి ఇక్కడికి ఇన్చార్జిగా వచ్చాడని ఆయన వద్ద సూట్ కేసుల్లో బాగా డబ్బులు ఉన్నాయని నాపైన పోటీ చేసినప్పుడు చెప్పాడు బాగా డబ్బు ఖర్చు పెట్టి గెలుస్తానని, ఫంక్షనల్ కట్టిస్తా, గరీబోళ్ల పెళ్లిళ్లు చేస్తానని, ఇలా చాలా విషయాలు చెప్పారని అప్పుడు గెలవలేని ఆయన ముల్లెలు సదురుకపోయినటువంటి వెంకట్రాంరెడ్డి అనే ఎమ్మెల్సీ మల్లా ఈరోజు నర్సాపూర్ నియోజకవర్గానికి ఇన్చార్జిగా వచ్చి డబ్బులతో ఓటర్లను కొందామని ప్రయత్నాలు చేస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ సంచులు రింగ్ రోడ్డు చుట్టుపక్కల చేసే వ్యాపారాలకు పనికొస్తాయి తప్ప నరసాపూర్ డెవలపింగ్ కు ఏ రకంగా ఉపయోగపడతాయని ఆయన ఎద్దేవా చేశారు. నీతికి,నిజాయితీకి మారుపేరైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఓటేసి గెలిపిస్తే నిస్వార్థంగా పని చేస్తారని, నర్సాపూర్ పట్టణానికి నిధులు రావాలన్నా, నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలన్న ఒక్కసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో వీరు నోటీసిస్తారు వారి నోటీసు తీసుకుంటారు నువ్వు కొట్టినట్టు చేస్తే, నేను ఏడుస్తున్నట్టు చేస్తా అని నాటకాలు ఆడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల నామినేషన్ల రోజు మాజీ సీఎంకు నోటీసులు ఇస్తే ఏమన్నా సంబంధం ఉందా అని ఆయన అన్నారు. అయితే పేపర్లలో కాంగ్రెస్ అన్న కడపణాలే లేదా బిఆర్ఎస్ అన్న కనబడాలి అని, అందుకే పట్టణాలలో భారతీయ జనతా పార్టీకి ఆదరణ పెరుగుతుంది కనుక వారిద్దరు ఆడుతున్న నాటకమని ఆయన తెలిపారు. అందుకనే ఈ నాటకాలను గుర్తించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఒక నానానికి బొమ్మ కాంగ్రెస్ అయితే మరోపక్క బిఆర్ఎస్ అని, ఒకసారి అటు పోతారు, ఒకసారి ఇటు పోతారు, ఇంకో మార్పు లేదని ఆయన అన్నారు. అందుకని ఒక్కసారి నర్సాపూర్ మున్సిపాలిటీలో మా కౌన్సిలర్లకు అవకాశం ఇస్తే కచ్చితంగా గత రెండున్నర దశబ్ద కాలంలో జరగని అభివృద్ధిని నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని చూస్తారని ఆయన హామీ ఇచ్చారు.

## నూర్ మోడరన్ డోర్స్ షో రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం






### భద్రత, మన్నికకు మారుపేరైన కింజా ఫ్యూజిమ్ స్టీల్ డోర్స్

### తెలంగాణలోనే మొట్టమొదటి షోరూం ఖమ్మంలో ప్రారంభం

### 72 నుంచి 80 మోడళ్ల వరకు, ధరలు రూ.20 వేల నుంచి రూ.5 లక్షల వరకు

**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఇంటికి తక్కువ ఖర్చుతో ఎక్కువ భద్రత అందించే నాణ్యమైన స్టీల్ డోర్స్ కింజా ఫ్యూజిమ్ కంపెనీ ద్వారా అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్సీ తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఖమ్మం నగరంలోని శ్రీ సర్కిల్ వద్ద నూర్ మోడరన్ డోర్స్ ఆధ్వర్యంలో కింజా ఫ్యూజిమ్ స్టీల్ డోర్స్ షోరూమ్ను ఆయన శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వాకిలే ఇంటి అందాన్ని భద్రతను ప్రతిబింబిస్తుందని ఇప్పుడు ఇంటి డోర్ల ద్వారానే ఇంటి గొప్పతనం చెప్పే స్థాయికి వచ్చామని అన్నారు. ఇండియా వ్యాప్తంగా నాణ్యతకు ప్రత్యేక గుర్తింపు పొందిన కింజా ఫ్యూజిమ్ స్టీల్ డోర్స్ షోరూమ్ను తెలంగాణలో తొలిసారిగా ఖమ్మంలో ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. కంపెనీ చైర్మన్ మన్సూర్ ఆలీ సీఈఓ సిద్దిక్ ఆలీ జీఎం షరీఫ్ మహ్మద్ మాట్లాడుతూ మన్నిక భద్రత డిజైన్ పరంగా కింజా ఫ్యూజిమ్ స్టీల్ డోర్స్కు సాటిలేదని అన్నారు. 72 నుంచి 80 మోడళ్ల వరకు అందుబాటులో ఉండగా ధరలు రూ.20 వేల నుంచి రూ.5 లక్షల వరకు ఉంటాయని తెలిపారు. తుప్పు పట్టని చెదలు పట్టని డోర్స్ ఎక్కువకాలం నాణ్యతతో నిలుస్తాయని చెప్పారు. ఖమ్మం భాగస్వామి షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ ప్రజలకు భద్రతతో పాటు తక్కువ ధరలో నాణ్యమైన ఉత్పత్తులు అందించాలనే ఉద్దేశంతో ఈ షోరూమ్ను ప్రారంభించామని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి డాక్టర్ షేక్ యాకూబ్(కవి) షేక్ నూర్జహాన్ బేగం కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల ఖమ్మం జిల్లా టీజేఎస్ నాయకులు బట్టు రాజేందర్ సర్దార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ మండల స్థాయి పోటీలు ప్రారంభం

**గట్టుప్పల, ప్రభాత సూర్య జనవరి 30 :** నల్లగొండ జిల్లా గట్టుప్పల మండల కేంద్రంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో వసంతలక్ష్మి, తహసీల్దార్ రాములుతో కలిసి ప్రారంభించారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగా క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పోటీలలో క్రీడాకారులు ప్రతిభ చూపి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీఓ సునీత, ఎంఈఓ అమృతాదేవి, సర్పంచ్లు నామని జగన్నాథం, సింగం వెంకటేశం, భీమనపల్లి రామయ్య, పంకెర్ల ప్రభాకర్, రావుల స్వప్న రమేష్, ఉప సర్పంచ్ ఖమ్మం లక్ష్మయ్య, కంచుకట్ల సుదర్శన్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మిర్యాలగూడ మండల క్రీడలను ప్రారంభించిన సబ్ కలెక్టర్ ఎం నారాయణ అమిత్

**మిర్యాలగూడ, జనవరి 30:- (ప్రభాత సూర్య) :** క్రీడలతో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను క్రీడల్లోప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న పోటీలలో విద్యార్థులు జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, ఎంఈఓలు ధర్మానాయక్, రాజారత్నం, రామకృష్ణారెడ్డి, సైదులు, పిఈటిలు బాల్తి వెంకటరత్నం, శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య, షాహిద్, అనిల్,కిరణ్, శోభారాణి, మనోహరి, అరుణ శ్రీలేఖ, సావిత్రి సతీష్, ఇందిర, వినోద పాల్గొన్నారు.



# ఆలేరు-6,ఫోటో రైట్ అఫ్, మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షులు

## ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్





**ఆలేరు. ప్రభాత సూర్య 30:** ప్రతి పేదవాడు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ మెంబర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2005 లో సోనియా గాంధీ యూపీఏ చైర్మన్‌గా ఉన్న సమయంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. పని లేక ఆకలితో బాధపడే పరిస్థితి లేకుండా ప్రతి పేదవారికి కనీసం 100 రోజుల పని గ్యారంటీ కల్పించడమే ఈ పథక లక్ష్యమని తెలిపారు. ఈ పథకాన్ని పేరు మార్చడమే కాకుండా నిధులు తగ్గించి నిర్వీర్యం చేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గడంతో వలసలు పెరుగుతున్నాయని, ఇది పేదల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఆదాని, అంబానీలకు న్ పెద్ద కార్పొరేట్ వర్గాలకు కోట్ల రూపాయల లాభాలు కల్పిస్తూ, పేదల పథకాలను కుదించడమే కేంద్ర ప్రభుత్వ విధానమని విమర్శించారు. దేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని మహాత్మా గాంధీ చెప్పారని గుర్తు చేశారు. గ్రామ స్వరాజ్యం సాధించాలంటే ఉపాధి హామీ పథకం బలోపేతం కావాలని, అందుకే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ దేశవ్యాప్తంగా ఈ అంశంపై పోరాటం చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అన్ని కులాలు, మతాలు కలిసికట్టుగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిమర్తి రేణుక నరసయ్య, ఉప సర్పంచ్ పద్మశ్రీ శశిరేఖ సుదర్శన్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారపు యాదగిరి గౌడ్, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాంతి మధు,సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, పారు నంది భాస్కర్, అరె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## బహదూర్‌పేట ను ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తా ఆరో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంగడి ఆంజనేయులు...

**ఆలేరు, జనవరి 30 ప్రభాత సూర్య ....**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేటను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అంగిడి ఆంజనేయులు కోరారు. తెలంగాణ రాష్ట్ర రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం 6వ వార్డు బహదూర్‌పేట కార్యాలయం నుండి భారీ జనసమీకరణతో ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా బహదూర్‌పేటలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. బహదూర్‌పేటను ఆలేరు మున్సిపాలిటీ నుంచి విడదీసి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేరే వరకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇదే చివరి కౌన్సిలర్ ఎన్నికలు కావాలని అభిప్రాయపడ్డారు. తన ఎన్నికల గుర్తు చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, సిద్దిరాజు, కుళ్ళ నర్సింహులు, సిద్దులు,వట్టిపల్లి రాములు, లక్ష్మణ్, కర్రే సత్తయ్య, పర్శి నరేష్, గజరాజు ప్రకాష్, ఉతా పవన్, ఖమ్మంపల్లి శ్రీరాములు, శివ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్‌ను కైవసం చేసుకుంటాం: మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా :** మున్సిపల్ ఎన్నికలలో బాగంగా ఆలేరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ ర్యాలీలో ఆలేరు ఇన్‌చార్జ్ పసుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, క్యామ మల్లేష్ పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. మహాలక్ష్మి పథకం కింద ఇవ్వాల్సిన రూ. 62,500 ఇంకా అందలేదని, ఉచిత బస్సు పథకం పేరుతో అనేక గ్రామాలు నష్టపోతున్నాయని ఆరోపించారు. ప్రజలు ప్రశ్నిస్తారన్న భయంతో చీరల పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఒక్క హామీ కూడా అమలు కాలేదని, ఉద్యోగాలు, రైతు భీమా, రైతు భరోసా, పెన్షన్ల హామీలు మాటలకే పరిమితమయ్యాయని అన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధే చుసి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు అన్నారు. ఆలేరు మున్సిపాలిటీని లో బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఆలేరు మున్సిపాలిటీ లోని 3, 4 వ వార్డులలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి...కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు......




**ఆలేరు జనవరి 30 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో శుక్రవారం రోజున 3, వార్డుకు సిపిఎం అభ్యర్థిగా మోరీగాడి రమేష్ 4, వ వార్డుకు అభ్యర్థిగా మొరిగాడి భాగ్యలక్ష్మి అజయ్ లు నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీ గత పాలకవర్గం నుండి అనేక సమస్యలు పేరుకుపోయి ప్రజా సమస్యల పరిష్కారం గాక ప్రజల అనేక అవస్థలు పడ్డారని రానున్న పాలకవర్గంలోనూ ప్రజా సమస్యలు నిరంతరం ఎజెండాగా ఉండి అవి పరిష్కారం కావాలంటే ప్రజా పోరాటాలు లో ముందుండే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు, ఎన్నికలంటే కేవలం కులం మతం, మద్యం, ధనం అనే ఎజెండాగా చర్చకు రాకుండా ప్రజా సమస్యలు వాటి పరిష్కార మార్గాలు ఎన్నికల ఎజెండాగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. పాలకవర్గంలో ప్రశ్నించే స్వభావం లేని వారు ప్రజా సమస్యలపై అవగాహన లేని వారు ఉండటం వల్ల సమస్యలు పరిష్కారం కావు అని మున్సిపల్ పాలకవర్గం ప్రజలకు మౌలిక వసతులు కల్పించలేవని ప్రజా సమస్యలపై అవగాహనతో నిరంతరం వాటికి కోసం పోరాడే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే ప్రజా సమస్యల పరిష్కారమవుతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎం ఏ ఇక్బాల్ సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మొరిగాడి అజయ్ వడ్డేమాన్ బాలరాజు ఘనగాని మల్లేష్ చేన్న రాజేష్ కాసుల నరేష్ మోరిగాడి అశోక్, అంజయ్య మొరిగాడి స్వరూప, అనిత మోరిగాడి రాజు, పృద్వి, ఐలి అంజమ్మ ఎండి మతిన్ ఖలీల్ పాల్గొన్నారు

# ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య



ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పట్టణంలోని దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భారీ జన సంద్రోహంతో సాగిన ఈ కార్యక్రమంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నడిచారు. ర్యాలీ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, పట్టణాల అభివృద్ధి ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించగలిగేది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, అదే విధంగా మున్సిపాలిటీల్లో కూడా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలేరు పట్టణంలో ప్రధాన సమస్యల పరిష్కర దిశగా పని చేస్తామన్నారు. పట్టణంలో ప్రజాప్రభుత్వం వచ్చేకే అందర్ పాస్ నిర్మాణం జరిగిందని,నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం చేస్తామన్నారు. వృద్ధులకు వికలాంగులకు మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో పెన్షన్స్ ఇచ్చేలాగా కృషి చేస్తామన్నారు. బహదూర్ పేట ను మళ్ళీ గ్రామ పంచాయితీ చేస్తామన్నారు. పట్టణంలో నివసిస్తున్న ఆంధ్రాకుటుంబలకు స్మశానవాటిక నిర్మాణం చేస్తామన్నారు. అదేవిధంగా ఇళ్ల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయని పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ బలాన్ని, ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించిందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో పట్టణమంతా మార్మోగగా, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.